


# అనుభవం

• పి. .సుందరరావు •

**ముఖంపై నుంచి ళ్ళు వక్షోజాలపై పడి, అక్కడ నిలబడలేక రూపాయి బిళ్ళంత ఉన్న బొడ్డులో దూరి, అక్కడ నుంచి పొత్తి కడుపును దాటి గుట్టగా ఉన్న ప్రదేశంపై బడి రెండుగా చీలి జారిపోతున్నాయి.**

సబ్బు నురగను అరటి బోదెల్లాంటి తొడలకు పట్టిస్తూ గర్వంగా చూసుకుంది అనూష. తన అవయవ సంపదను తనివితీర చూసుకుని గర్వపడింది. సుతిమెత్తని శరీరాన్ని సుకుమారంగా రుద్దుకుంటూ కలలో తేలిపోసాగింది. స్నానం ముగిసిన తరువాత టవల్ చుట్టుకుని బాత్ రూమ్ నుంచి బయట గదిలోకి వచ్చింది.

అక్కడ కూర్చుని పేపరు చూస్తున్న విక్రాంత్ కి అనూషను ఆ స్థితిలో చూసేసరికి మతిపోయింది ...

ఇక తరువాత ఏమి రాయాలో తెలియక పేపరు, పెన్ను అక్కడ పెట్టాడు సతీష్.

ఏ మనిషికయినా ప్రోత్సాహం అవసరం. ఉత్సాహం కలిగించేవారు, ప్రోత్సహించేవారు ఉంటే ఏ మనిషయినా ఎంతో ఎత్తుకు ఎదుగుతాడు.

ప్రోత్సహించేవారు లేక సతీష్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడ లాగా ఉంది. అతడు ఈ మధ్యనే కలం పట్టిన కొత్త రచయిత. చిన్న కవితలు, జోక్స్, ఒక మినీ కథ మాత్రమే ప్రచురింపబడ్డాయి. రాసినవి ఎవరికి చూపించినా చదివి తిరిగి ఇచ్చేవారే కాని బాగున్నాయి. ఇంకా బాగా రాయి. అభివృద్ధిలోకి వస్తావు. అని ప్రోత్సహించే వారు ఎవరూ లేరు. అదే సతీష్‌కి తీరని బాధ.

శృంగార కథ రాద్దామనుకుని, కేవలం ఒక్క పేరా మాత్రమే రాసి, అర్ధాంతరంగా ఆపిన కథని ఎలాగైనా పూర్తిచేయాలని టేబుల్ మీద పెట్టిన పేపరు, పెన్ను తీసుకున్నాడు.

ఇంతలో—

పోస్ట్! అనే పిలుపు విని, గుమ్మంలోకి వెళ్ళి పోస్ట్‌మాన్ ఇచ్చిన ఇన్‌లాండ్ కవరు అందుకుని, వచ్చి కుర్చీలో కూలబడి, కవరు చించి, చదవనారంభించాడు.

"రచయిత సతీష్‌గారికి వందనాలు."

ఆ వాక్యం చదివిన తరువాత సతీష్‌కి శరీరం పులకించింది.

తరువాత ఏముందోనని చూశాడు.

●●●

**ఓణీ తీసివేసింది. సతీష్‌కి నరాలు జివ్వుమన్నాయి.**

●●●

గతవారం మయూరిలోని మీ 'తొలివలపు' మినీకథ చదివాను. చాలా బాగుంది. ముందు ముందు ఇంకా ఎన్నో మంచి కథలు రాసి, ప్రసిద్ధ రచయితల లిస్ట్‌లో చేరాలని నా కోరిక.

ఇట్లు
మీ అభిమాని
రూప.

ఆ ఉత్తరం చదివిన తరువాత సతీష్ ఆనందానికి అవధులు లేవు. తనకు అభిమానుల నుండి ఉత్తరమా! అందులో ఒక అమ్మాయి దగ్గరనుండి.

రూప పేరు బాగానే వుందా. మరి రూపం ఎలా ఉంటుందో. తిరిగి ఉత్తరం రాద్దామనుకుంటే అడ్రస్ ఇవ్వలేదు — అనుకుని, ఆ ఉత్తరం ఫ్రెండ్స్‌కి చూపించాలని డ్రస్ వేసుకుని, రూమ్‌కి తాళం వేసి బజారుకి బయలుదేరాడు. బజారులో ఎవరూ కనిపించక పోయేసరికి ఉత్సాహం ఆవిరైపోయింది.

అయినా — నా పిచ్చిగాని ఇలాంటివి ఎవరికైనా చూపిస్తారా. అనుకుని ప్యాంటు జేబులో భద్రంగా ఉందోలేదోనని ఒకసారి చూసుకున్నాడు.

కాసేపు అక్కడే ఉండి వచ్చేపోయే వారిని చూస్తూ నిల్చున్నాడు. ఒక అరగంట గడిచేసరికి బోర్ కొట్టి అక్కడ ఉండలేక ప్రక్కనే ఉన్న టీస్టాల్లో టీ తాగి రూమ్‌కి చేరుకున్నాడు.

పేపరు, పెను తీసుకుని కథను మళ్ళీ ప్రారంభించాడు

●●●

## ఆ అమ్మాయి వేడి నిట్టూర్పులకు అతని ఒంట్లో రక్తం మరిగిపోతోంది.

●●●

కావి ఏమి రాయాలో తోచలేదు. దానిక కారణం తనకు శృంగారమంటే ఏమిటో తెలియక పోవడమేనవి సతీష్‌కి అనుమానం వచ్చింది. సెక్స్ విషయంలో ఏ అనుభవం తనకు లేదు కదా అనుకున్నాడు.

రద్దీగా ఉన్న బస్సుల్లో యువకులందరూ ఆడ వాళ్ళవి కావాలని రాసుకుంటూ, చేతులు ఎక్కడెక్కడో వేస్తూ తాము ఆనందిస్తూ వారిని ఇబ్బంది పెడుతూ ఉంటారు. కనీసం అలాంటి అనుభవం కూడా లేదు సతీష్‌కి.

ఒకరోజు ఎదురింటి మీనాక్షి కంటిలో నలక పడిందని తీసి పెట్టమని బ్రతిమిలాడితే దగ్గరకు వెళ్ళగానే సతీష్‌ని గుండెలకదుముకుని కోరిక తీర్చమని బలవంత పెట్టినప్పుడు నెమ్మదిగా ఆమెను వదిలించుకుని అక్కడి నుండి బయటపడిన వాడికి సెక్స్ గురించి ఏం అనుభవం ఉంటుంది.

అందుకే సతీష్‌కి అనుమానం వచ్చింది. ఆ కథ రాయలేమోనని.

ప్రక్కింటి అమ్మాయి జ్ఞాపకం వచ్చింది సతీష్‌కి. ఎంతో అందంగా ఉంటుంది. ఆ అమ్మాయిని ఇంత వరకు కనీసం పలకరించి కూడా ఎరుగడు. పేరు కూడా తెలియదు. ఆ అమ్మాయే ఈ కథలో హీరోయిన్ అనుకున్నాడు.

బయట వర్షం ప్రారంభమైంది. పరిసరాలంతా కటిక చీకటి ఆవరించి ఉంది. అప్పుడప్పుడు మెరుపుల వెలుగుకి కిటికీలో నుంచి చూస్తుంటే ప్రక్కనున్న సన్నజాజి చెట్టు వర్షంలో తడిసి మరింత పచ్చగా కనిపిస్తోంది. ఈదురుగాలులు వీస్తుండటం వలన కిటికీ తలుపులు వేసి వచ్చి, టేబుల్ ముందు కూర్చుంటూ ఎలాగైనా ఈ రాత్రికి కథను పూర్తి వేయాలనుకున్నాడు.

ఇంతలో—

తలుపు మీద ఎవరో కొట్టిన శబ్దం వచ్చింది. విసుక్కుంటూ వెళ్ళి తలుపు తీసిన సతీష్‌కి ఆశ్చర్యం వేసింది.

ఇప్పటి దాకా ఎవరి గురించి అయితే ఆలోచించాడో ఆ అమ్మాయే ఎదురుగా.

"నువ్వు... సారీ... మీరు..." అన్నాడు తడబడుతూ.

చొరవగా లోపలికి వస్తూ "నేనేనండి! పక్కింటిలో ఉండే రాఘవ రావుగారి అమ్మాయిని. నేను మా ఫ్రెండింటికెళ్ళి వచ్చేసరికి, మా వాళ్ళందరూ సినిమాకి వెళ్ళారు" అన్నది ఆ అమ్మాయి బిబ్బరంగా.

ఎవరైనా చూస్తే ఏమవుతుందో అనే భయం ఉన్నా, ధైర్యం తెచ్చుకుని ఈ కుర్చీలో కూర్చోండి" అన్నాడు.

"ఈ తడిసిన బట్టలతోనా! కాస్త టవల్ ఇవ్వండి. తుడుచుకుంటాను" అన్నది ఆ అమ్మాయి గదిని మట్టూరా చూస్తూ.

అప్పుడు చూసాడు పరిశీలనగా ఆ అమ్మాయి వైపు.

తడిసిన బట్టలలో ఆ అమ్మాయిని చూస్తుంటే అప్పటి దాకా చలితో వణుకుతున్న శరీరం వెచ్చగా కాలిపోతోంది సతీష్‌కి. తడబడే అడుగులతో స్టాండుపై ఉన్న టవల్ తీసుకువచ్చి ఇచ్చాడు.

టవల్ తీసుకుని నల్లని కురులను అద్దుకుంటోంది. రెప్పవాల్చకుండా ఆ అమ్మాయి వైపే చూస్తున్నాడు సతీష్.


ఓణీ తీసివేసింది. సతీష్‌కి నరాలు జివ్వుమన్నాయి. ఒంట్లో విద్యుత్తు ప్రవహించినట్టయింది. బిర్రుగా ఉన్న జాకెట్‌లో నుంచి దోరగామాగిన మామిడి పండ్లలాంటి స్థనాలను చూసి వీటి అంతు ఎప్పుడు చూడాలి? అనుకున్నాడు. తెల్లగా మెరిసిపోతున్న జాకెట్, లంగా మధ్య భాగాన్ని చూసి. ఈ ప్రదేశాన్ని ఎప్పుడు స్పర్శించుదామా అనే ఆతృత కలిగింది సతీష్‌కి.

లంగాను చేతులలోకి తీసుకుని మోకాళ్ళవరకు పైకెత్తి నీళ్ళు పిండుతోంది. మోకాళ్ళపైన తెల్లగా నునుపైన తొడలనుచూసి పిచ్చివాడై పోతున్నాడు.

రెప్పవాల్చకుండా చూస్తున్న సతీష్‌ను చూసి "ఛీ నువ్వు అటు తిరుగు. బట్టలు ఆరవేయాలి" అన్నది.

యాదృచ్ఛికంగా ఆ అమ్మాయి నువ్వు అనే





## ఈవారం కథ



పదం వాడినా ఎందుకో ఆ మాట విని లైన్ క్లియర్ అవుతుంది అనుకున్నాడు సతీష్.

సతీష్‌కి తప్పని సరి కావటం వలన వెనక్కి తిరిగి నిల్చున్నాడు. కాని ఆ అమ్మాయి ఏం చేస్తుందో చూడాలనిపిస్తోంది మనసులో.

లంగా, జాకెట్ తీసివేసి టవల్ చుట్టుకుంది ఆ అమ్మాయి.

ఎక్కడో పిడుగుపడ్డట్టు భయంకరమైన శబ్దం వినిపించింది.

'అమ్మో!' అంటూ సతీష్‌ని పెనవేసుకుపోయింది.

వెనుక మెడవైపు వెచ్చగా తాకుతున్న ఆ అమ్మాయి వేడి నిట్టూర్పులకు సతీష్‌కి ఒంట్లో రక్తం మరిగిపోతోంది. మెత్తగా వీపును తాకుతున్న ఒత్తిళ్ళకు తాళలేక, ఇటు తిరిగి గట్టిగా కౌగిలిలో బంధించాడు అదే సమయంలో టవల్ కింద పడిపోయింది. ఇక మీ ఇష్టం అన్నట్లుగా. మునుపెన్నడూ లేని ధైర్యం తెచ్చుకుని చిన్నగా మంచంపైకి చేర్చాడు ఆ అమ్మాయిని.

ఆ అమ్మాయి ప్రతిఘటించకపోవటం వలన సతీష్ రెచ్చిపోయాడు. క్షణంలో తనూ నగ్నంగా తయారయ్యాడు. ఆమె స్తనాలను తన గుండెలకేసి అదుముకున్నాడు. ఇంతకు ముందెన్నడూ ఆ తాకిడి ఎరుగని ఆ రొమ్ములు అలా నలిగిపోతుంటే అనిర్వచనీయమైన ఆనందం కలుగుతోంది ఆ అమ్మాయికి. గట్టిగా లతలా అల్లుకుపోయింది. సతీష్ చేతులు నున్నని వీపును పాముతూ, సన్నని నడుమును దాటి, పిరుదల మీదకు వెళ్ళాయి. రెండు చేతుల నిండా పట్టుకుని, తనవైపుకు నొక్కుకున్నాడు. ముఖాన్ని రెండు వక్షోజాల మధ్యకు పోనిచ్చి పెదవులతో రెండింటి మధ్య ముద్దరలు వేయసాగాడు. ఆ చర్యకు తాళలేక తలను మరింత ముందుకు లాక్కుంది. ఎర్రని దొండపండ్లలాంటి పెదవులను నీకటం ప్రారంభించాడు. తన ఛాతీ చెంప్రటుకలకు మెత్తగా గుండ్రని బంగారు ముద్దలు గుచ్చుకోవటంతో మరింత రెచ్చిపోయి జర్క్ లివ్వటం మొదలు పెట్టాడు. ఆక్షణంలో తను చేస్తున్నది తప్పు అనే సంగతి మర్చిపోయి అతడి చర్యలకు ఆనందంగా ప్రతిస్పందిస్తోంది ఆ అమ్మాయి.

వర్షం కురిసి కురిసి అలసినట్లుగా ఆగిపోయింది.

బయట సన్నజాజిచెట్టు నుంచి నీటి బిందువులు ఒక్కొక్కటి నేలపై పడుతున్నాయి.

సతీష్ ఆమె పై నుండి ప్రక్కకి వాలిపోయాడు.

"థాంక్యూ!" అంటూ రొప్పుతూ, ఆ అమ్మాయి బట్టలు కట్టుకుని వెళ్ళిపోయింది.

సతీష్‌కి అది మరపురాని అనుభూతి. అందమైన అనుభవం. యుద్ధంలో మొదటి విజయాన్ని చవి చూసిన సైనికుడిలా ఉత్సాహంగా ఉన్నాడు.

ఆ ఉత్సాహంతో ఆ రాత్రి శృంగారకథను పూర్తి చేసాడు.

★ ★ ★ ★

పోస్ట్‌మాన్ ఇచ్చిన ఇన్‌లాండ్ లెటర్, కవరు తీసుకుని కవరు టేబుల్ పై పెట్టి, ఇన్‌లాండ్ కవరు చించి చదవటం ప్రారంభించాడు.

ప్రియమైన సతీష్‌కి

ఈవారం ప్రచురింపబడిన మీ "అనుభవం" శృంగారకథను చదివాను. రచయితలు అనుభవించినవి చక్కగా రాయగలరని మీరు నిరూపించారు. మీ అనుభవానికి ప్రేరణ నిచ్చిన ఆ రాత్రి వర్షంలో వచ్చిన అమ్మాయిని నేనే.

ఇట్లు
నీ రూప.

సతీష్ ఆశ్చర్యపోయాడు.

వెంటనే కవరు చించి చూసాడు. అందులో నుండి కాగితంతోపాటు ఒక ఫోటో క్రింద పడింది. ఆ ఫోటో చూసేసరికి గుండె హఠాత్తుగా ఆగిపోయినట్లనిపించింది. ఫోటోలోని ఆ అమ్మాయి రూప. కాగితం మడత విప్పాడు.

చిరంజీవి సతీష్‌కు.

ఈ ఫోటోలోని అమ్మాయి నా చిన్ననాటి స్నేహితుడు రాఘవరావు కూతురు. నీ రూమ్ ప్రక్కనే ఉంటున్నారు వారు కూడా.

నీవు నా మాట గౌరవిస్తావనే ఉద్దేశ్యంతో ఆ అమ్మాయిని నీకు చేసుకుంటానని మాట ఇచ్చాను. ఈ ఫోటో చూసి నీ ఉద్దేశం కూడా తెలియజేస్తూ ఉత్తరం రాయగలవు.

ఇట్లు
నీ తండ్రి
ప్రసాదరావ్.

సతీష్ పట్టరాని ఆనందంతో గట్టిగా కేకవేయబోయాడు 'యాహూ' అని కాని అది నోటిలోనే ఉండిపోయింది.

●